ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.03.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. 2024 లోక్ సభ ఎన్నికలు ఏడు విడతలుగా వచ్చే నెల 19 వ తేదీ నుంచి జరగనున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మే 13 వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసి ప్రకటించింది.

2. రాష్ట్రంలో తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నించవద్దని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి భారత రాష్ట్ర సమితిని ఈరోజు హెచ్చరించారు.

3. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కవితను సీ బీ ఐ ప్రత్యేక కోర్టు ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి అప్పగిస్తు ఆదేశాలు జారీచేసింది.

4. తెలంగాణలో అవినీతిపై తన పోరాటంలో అవినీతికి పాల్పడే ఏ ఒక్క నాయకుడిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు

**EVE. ECI- LOK SABHA POLLS:** లోక్ సభ ఎన్నికలు ఏడు దశల్లో జరుగుతాయి. వచ్చే నెల 19న మొదటి దశ పోలింగ్ నిర్వహిస్తారు. దేశమంతా కలిపి జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. వచ్చే నెల 19న మొదటి దశలో 102 స్థానాలకు, వచ్చే నెల 26న రెండవ దశలో 89 స్థానాలకు, మే 7న మూడవ దశలో 94 స్థానాలకు, మే 13న నాల్గవ దశలో 96 స్థానాలకు లోక్ సభ ఎన్నికలు జరుగుతాయి. మే 20న ఐదవ దశలో 49 స్థానాలకు, మే 25న

ఆరవ దశలో 57 స్థానాలకు, జూన్ 1న చివరి 7వ దశలో 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. భారత ఎన్నికల సంఘం ఈరోజు 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది. ఈ ప్రకటనతో ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది. ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ కొత్త ఢిల్లీలో ఈ మధ్యాహ్నం ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తూ... అతి పెద్ద భారత ప్రజాస్వామ్య ఉత్సవానికి ఎన్నికల సంఘం పూర్తిగా సిద్దంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 97 కోట్ల మంది నమోదైన ఓటర్లు , పదిన్నర లక్షల పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయనున్నారని, కోటిన్నర మంది ఎన్నికల సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహిస్తారని వివరించారు. దివ్యాంగులైన వారు, 85 ఏళ్లు పైబడిన ఇతరులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు వీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. తీవ్ర నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న అభ్యర్థులను ఎందుకు నిలబెడుతున్నారో రాజకీయ పక్షాలు వివరణ ఇవ్వాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, తప్పుడు సమాచారం ఇవ్వడం , ధన బలం , అంగ బలం అనేవి ఎన్నికల నిర్వహణకు సవాళ్లుగా ఉన్నాయని ప్రధాన ఎన్నికల కమీషనర్ తెలిపారు. ఈ అవరోధాలను అధిగమించేందుకు ఎన్నికల సంఘం పలు చర్యలు చేపడుతుందన్నారు. పోలింగ్ రోజున దౌర్జన్యాలను అరికట్టేందుకు డ్రోన్లను వినియోగించుకుంటామని అన్నారు. ఎన్నికల్లో హింసకు, రక్తపాతానికి చోటు లేదని , ఎన్నికల సందర్భంలో ఎక్కడైనా హింస చోటు చేసుకుంటే ఎన్నికల సంఘం బాధ్యులలైన వారిపై నిర్దాక్షిణంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. మద్యం , నగదు, ఉచిత వస్తువులు , మొదలైన వాటి పంపిణిని అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని, సంబంధిత సంస్థలకు ఆదేశాలిచ్చామని అన్నారు. ఆన్ లైన్ నగదు బదిలీలపై కూడా గట్టి నిఘా పెట్టాలని ఆదేశించినట్లు రాజీవ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత లోక్ సభ పదవీ కాలం జూన్ 16తో ముగుస్తుంది.

సిక్కిం, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్ లలో శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను కూడా ఎన్నికల సంఘం ప్రకటించింది.

**NSD**

**CM:** రాష్ట్రంలో తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తే భారత రాష్ట్ర సమితికి చంద్రశేఖర రావు కుటుంబ సభ్యులు మినహా ఎమ్మెల్యేలు ఎవరు మిగలరని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈరోజు హెచ్చరించారు. ప్రభుత్వం పరిపాలనపై దృష్టి సారించి పనిచేసేందుకు బిఆర్ఎస్ పార్టీ అటు తగలరాదని ఆయన చెప్పారు . హైదరాబాదులో తన నివాసంలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో ఒక ప్రశ్నకు స్పందిస్తూ ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి తనను కలుసుకున్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కుప్పకూలుస్తామని అనడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారని ఆయన చెప్పారు . టిఆర్ఎస్, బిజెపి రెండు కూడా తన ప్రభుత్వం వైఫల్యం గురించి ఒకే విధంగా మాట్లాడుతున్నాయని ఆయన అన్నారు . బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్న మాటలని బిజెపి నాయకుడు లక్ష్మణ్ కూడా మళ్లీ పునరుద్ఘాటించారని అన్నారు . బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కె కవితను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అరెస్టు చేయడానికి ఆయన టీవీ సీరియల్ గా అభివర్ణించారు . బిజెపి అ వినీతికి వ్యతిరేకంగా పోరాడే శక్తిగా తనని తాను చెప్పుకుంటుందని తన అనుబంధ పార్టీ అయిన బీ ఆర్ఎస్ కు సానుభూతి సంపాదించి పెట్టేందుకు ప్రయత్నిస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు.

SDP

REVISED KAVITHA: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ అరెస్ట్ చేసిన బి.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ కవితను ఏడు రోజుల పాటు ఈడీ కస్టడీకి పంపుతూ న్యూఢిల్లీలో ఈరోజు సీబీఐ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతకుముందు 10 రోజుల కస్టడీ కోసం ED కోర్టును అభ్యర్థించగా ఈనెల 23వ తేదీ వరకు ఏడు రోజుల పాటు మాత్రమే కస్టడీ ఇస్తున్నట్లు కోర్టు ప్రకటించింది. అంతకు ముందు ED కవితను ఎన్ఫోర్స్మెంట్ కేసుల ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరచి పది రోజుల కస్టడీ కోరింది. కోర్టులో హాజరు పరిచే ముందు మాట్లాడుతూ కవిత తన అరెస్టు చట్ట వ్యతిరేకమని తాను కోర్టులో పోరాడుతానని చెప్పారు. ఢిల్లీ ఎక్సైజ్ విధానం కుంభకోణానికి సంబంధించి కవితను నిన్న సాయంత్రం ఈ డి హైదరాబాద్ లోని ఆమె నివాసంలో అరెస్టు చేసిన విషయం శ్రోతలకు తెలుసు.

DESK

**PROTEST:** ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం పట్ల నిరసనగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు ఈరోజు హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు . కవిత అరెస్టు వ్యతిరేకంగా ఈరోజు బంద్ చేయాలని టిఆర్ఎస్ పిలుపునిచ్చింది . అనేక చోట్ల కార్యకర్తలు నల్లబడ్జిలు ధరించి తమ నిరసనలు చేశారు. స్థానిక నాయకులు , ప్రజాప్రతినిధుల నేతృత్వంలో నిరసన ప్రదర్శన కార్లు బిజెపికి , ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బైఠాయింపులు జరిపారు . బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లో , ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాల వద్ద పోలీసులు విస్తృతంగా భద్రత ఏర్పాటు చేశారు . ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ లోను , బషీర్బాగ్లోని ఆదాయం పనులు కార్యాలయంలోనూ, పోలీసులను మోహరించారు . రాష్ట్ర వ్యాప్తంగా కూడా బి.ఆర్.ఎస్ నిరసన ప్రదర్శనలు జరిపినట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్కాజ్ గిరి క్రాస్ రోడ్స్ వద్ద ధర్నా చేయగా మరొక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఇతర నాయకులు అంబర్పేట్ లో ధర్నా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను బి.ఆర్.ఎస్ కార్యకర్తలు ఇబ్రహీంపట్నంలో దగ్ధం చేశారు . సాగర్ హైవేపై కూడా నిరసన ప్రదర్శన నిర్వహించిన పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్సీ కవిత అరెస్టు చట్టవ్యతిరేకమని ఆరోపించారు.

DESK

**BREAK**

**BSP:** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తాను పార్టీ విడిచి పెడుతున్నట్లు ప్రకటించారు. భారత రాష్ట్ర సమితితో తెలంగాణలో ఎన్నికల పొత్తుల భాగంగా నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేయవలసిన ప్రవీణ్ కుమార్ తాను బి.ఎస్.పి ని విడిచిపెడుతున్నట్లు ట్విట్టర్లో ప్రకటించారు.

పిఎన్

**PM:** తెలంగాణలో అవినీతిపై తన పోరాటంలో అవినీతికి పాల్పడే ఏ ఒక్క నాయకుడిని విడిచి పెట్టే ప్రసక్తి లేదని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు , ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. తెలంగాణలోని నాగర్ కర్నూల్ లో విజయ సంకల్ప సభ బహిరంగ సభలో భారీగా హాజరైన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన... బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలను విమర్శించారు. ఒకే కుటుంబం కేంద్ర బిందువుగా ఉండే ఈ పార్టీలు బంధుప్రీతి , అవినీతి సంబంధించి ఉమ్మడి చరిత్రను కలిగి ఉన్నాయని ఆయన విమర్శించారు . రాష్ట్ర ప్రజలకు తాము ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తామని 370 అధికరణం, రామాలయ నిర్మాణం మొదలైన అనేక వాగ్దానాలు నెరవేర్చామని ఆయన చెప్పారు. అవినీతికి పాల్పడే ఏ ఒక్క వ్యక్తి కూడా తప్పించుకునే ప్రసక్తి లేదని అంటూ నరేంద్ర మోడీ అవినీతిపై పోరాటంలో తెలంగాణ పిలుపునిచ్చారు . కాంగ్రెస్ , టిఆర్ఎస్ రెండు అవినీతికి పాల్పడుతున్నాయని ఈ అవినీతి భాగస్వామ్యం కుటుంబ పాలన్న వంశపారంపర్య పాలనకు పాడిపడే పార్టీలో చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు . 25 కోట్ల మందిని పేదరికం నుంచి కాపాడమని అంటూ తెలంగాణలో కూడా అటువంటి మార్పు తీసుకువస్తామని ఆయన అన్నారు.
ఎం.ఎస్.ఎల్

**AIMIM:** 2019 పౌరసత్వ సవరణ చట్టం చట్టబద్ధత రాజ్యాంగ భద్రతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేంత వరకు పౌరసత్వ సవరణ నిబంధనల అమలును నిలుపు చేయాలని కోరుతూ అఖిలభారత మజిలీస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు . మార్చి 11వ తేదీన 2019 పౌరసత్వ సవరణ చట్టం అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. మంగళవారం నాడు సుప్రీం కోర్ట్ ఈ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరుగుతుంది. పిటీషనర్లలో ఒకరైన ఓవైసీ ఈ చట్టంలో కొన్ని నిబంధనల రాజ్యాంగ బద్ధతను సవాల్ చేశారు. ఇప్పుడు చట్టం అమలును పిటిషన్ల పరిష్కారం అయ్యేంత వరకు నిలుపుచేయాలని కోరుతూ ఆయన కొత్తగా దరఖాస్తు దాఖలు చేశారు.

టిర్మిజి

**AP:** ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 175 శాసనసభ స్థానాలకు , 25 లోక్ స భ స్థానాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తమ పార్టీ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద కడప జిల్లా ఇడుపులపాయలో జగన్మోహన్ రెడ్డి ఈ జాబితాను ప్రకటించారు.
డెస్క్

**APPOINTED:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ vc సజ్జనార్ ను రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల స్థాయి సంఘం కొత్త చైర్మన్ గా ఎన్నికయ్యారు . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఏఎస్ఆర్టియు 54వ సర్వసభ్య సమావేశంలో న్యూఢిల్లీలో సజ్జనార్ ఏకగ్రీవంగా స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు . దేశ వ్యాప్తంగా ఆర్టీసీలకు ఆయన ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ పదవిలో ఏడాది పాటు కొనసాగుతారు.
పిఎన్

MANCHERIAL: ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఈ రోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంచిర్యాల , కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రాల్లో బిఅరెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.
పిటిసి, మంచిర్యాల

KAMAREDDY: పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని , కామారెడ్డి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నోడల్ అధికారులతో సమీక్షించారు.
పిటిసి, కామారెడ్డి

**SEETAKKA:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంత్రి ములుగు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

స్ట్రింగర్, ములుగు

**LOK ADALAT:** జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేసుకోవాలని. రాజమార్గం అని ఈరోజు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి భూపాల పల్లి సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జయరాం రెడ్డి , కోరారు. ఈరోజు పెండింగ్ లో ఉన్న సుమారు 4,000 కి పైగా కేసులను పరిష్కరించారు.

**PROTEST:** The Bharat Rashtra Samithi workers held a series of protests at different parts of the Hyderabd city against the arrest of MLC K Kavita by Enforcement Directorate officials. The BRS has given a call for bandh today to protest the arrest of Kavitha who was arrested at her residence on Friday and taken to Delhi by the ED officials. At several places the BRS workers wore black badges and registered their protest. The protestors led by local leaders and public representatives staged sit-in and raised slogans against the BJP and Prime Minister Narendra Modi. The police made elaborate arrangements and deployed forces at bus stations, railway stations and important government offices. Police presence was increased at ED and I– T office at Basheerbagh. Protests by BRS were reported from State wide. BRS workers, led by MLA Marri Rajasekhar Reddy, staged a demonstration at Malkajgiri crossroads. BRS MLA Kaleru Venkatesh, along with a host of other leaders of the party staged a protest demonstration at Amberpet in the city. The protesters condemned the arrest. Prime Minister Narendra Modi's effigy was burned by the BRS workers at Ibrahimpatnam. The party workers staged a demonstration on the Sagar highway condemning the illegal arrest of MLC Kavitha.---DESK/16

**PM:** BJP Senior leader and Prime Minister Narendra Modi today said that no corrupt leader will be spared in his fight against corruption in the State. Addressing an impressive gathering at Praja Sankalp Sabha- Public meeting at Nagarkurnool in Telangana, criticising BRS and Congress, he said, the family-centric parties share a common history of nepotism, corruption and